నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం 29, మార్చి 2024 పేజీలు - 8



# సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు చేస్తే చర్యలు తప్పవు

## జిల్లా ఎస్పీ చందనా దీప్తి

నల్గొండ జిల్లా బ్యూరో

సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు చేస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోషల్ మీడియాలో విద్వేషకర, తప్పుడు పోస్టులు, మార్ఫింగ్ చేసి ఫోటోలు, రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు పెట్టే వారిపై ఐటి యాక్ట్ కింద పోస్టులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. విద్వేషకర పోస్టులు చేసిన, షేర్ చేసినా వారి సమాచారిన్ని సంబంధిత పోలీస్ స్టేషన్‌కి తెలియజేయాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

## – కలెక్టర్ హనుమంతు కే.జండగే




భువనగిరికలెక్టరేట్, మేజర్‌న్యూస్ : యాదాద్రిభువనగిరి జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వేయాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే ప్రజలకు విజ్ఞప్తి చేసారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో దివ్యాంగులు,సినియర్ సిటిజన్స్‌తో జరిగిన అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిదిగా పాల్గోన్ని మాటలాడుతు ప్రజాస్వాయ్య వ్యవస్థలో ఎన్నికలు ఒక పండుగలాంటివి అని అన్నారు.ఈ పండుగాలాంటి ఎన్నికలలో ప్రతి ఒక్కరు పాల్గోని తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వాయ్యంను మరింత బలోపేతం చేయాలని అన్నారు.గత అసేంబ్లీ ఎన్నికల సందర్భంగా దివ్యాంగులు,సీనియర్ సిటిజన్స్ పెద్ద ఎత్తున్న ఓటింగ్‌లో పాల్గోన్నారని,ఈ పార్లమెంట్ ఎన్నికలలో కూడ పాల్గోనాలని కోరారు.తాము ఓటు వేస్తు,చూట్టు పక్కల వారికి కూడ ఓటు వేయాలని కోరారు.దిత్యాంగులకు ర్యాంపుల సౌకర్యంను కల్పించడం జరిగినదని తెల్వారు.వాలంటీర్లు వీల్ చైర్స్‌ను అందుబాటులో ఉంచడం జరిగినదని తెల్వారు.85 సంవత్సరాలు నిండిన వారికి ఇంటి దగ్గర నుండే ఓటింగ్ అవకాశం కల్పించడం జరిగినదని తెల్వారు.వారు 12–డి ద్వార దరఖాస్తు చేసుకోవాలని,లేదా సాక్ష్యం యాప్ ద్యార ఆన్‌లైన్ చేసుకోవచ్చునని తెల్వారు.ప్రతి ఒక్కరు ఓటు వేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుందని తెల్వారు.ఈ కార్యక్రమములో ఆదనపు కలెక్టర్ గంగాధర్,స్వీప్ నోడల్ అధికారి జిల్లా గ్రామీణాబివృద్ధి అధికారి ఎంఎ కృష్ణన్,జిల్లా ఇంచార్జ్ మహిళ శిశు సంక్షేమ అధికారి చంద్రకళ,సిడిపిఓలు స్వరాజ్యం,శైలజ తదితరులు పాల్గోన్నారు.

అక్రమ సంబంధం – అప్పు ఎగ్గొట్టాలనే ఉద్దేశంతో

# మహిళా దారుణ హత్య

## ముగ్గురు నిందితుల అరెస్ట్

## నల్గొండ జిల్లా డిఎస్పీ కె.శివరాం రెడ్డి

నల్గొండ జిల్లా బ్యూరో




అక్రమ సంబధం, డబ్బు ఎగ్గొట్టాలనే ఉద్దేశ్యంతో నిందితులు ఓ మహిళను దారుణ హత్య చేశారని నల్గొండ డిఎస్పీ కె. శివరాం రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ నార్కట్‌పల్లి మండలం ఔరవాణి గ్రామానికి చెందిన ముప్పిడి పిచ్చమ్మ(63) అనే మహిళ కనపడుటలేదని మృతురాలి తమ్ముడు పందుల యాదయ్య ఫిర్యాదు మేరకు ఈ నెల 22 న నార్కట్‌పల్లి పిఎస్ నందు ఉమెన్ మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగింది. 24 న సాయంత్రం 4:30 గంటలకు మృతురాలి శవం ఔరవాణి గ్రామ శివారులో గల నకిరేకంటి అచ్చయ్య యొక్క వ్యవసాయ భూమిలో నీరు లేని గూనల బావిలో శవం కనుగొనబడింది. శవం తలకు బలమైన గాయం ఉండడంతో బంధువుల అనుమానం మేరకు ఎ–1 సిలువేరు లక్ష్మయ్యను విచారించగా సదరు ఎ–1 లక్ష్మయ్య మృతురాలితో శారీరక సంబంధం కలిగి ఉండి ఆమె వద్ద 150000 అప్పుగా తీసుకున్నాడు. అదే విధంగా ఎ–2 కూడా మృతురాలితో అక్రమ సంబంధం కలిగి ఉన్నాడు. తను కూడా మృతురాలి వద్ద 100000 రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. ఎ–3 నారాబోయిన అంజయ్య గతంలో మృతురాలి వద్ద 40000 రూపాయలు అప్పుగా తీసుకుని తిరిగి చెల్లించాడు. కానీ మృతురాలు చెల్లించలేదని అబద్ధం ఆడి ప్రమాణం చేసింది. దీంతో పగ పెంచుకున్న వీరందరూ ఆమెను చంపాలని నిర్ణయించుకొని పథకం ప్రకారం ఆమెను బయటకు రప్పించి, కర్రలతో కొట్టి ఆమెను హత్య చేసి ఆమెపై ఉన్న పుస్తెల తాడు, లక్ష్మీదేవి బిల్లా మొత్తం 2.8 మి.గ్రా ఎ–1 తీసుకున్నాడు. తరువాత దానిని అమ్మకొని అందరూ పంచుకుందామని అనుకున్నారు. తదుపరి శవాన్ని నీరులోని బావిలో పడవేసి సాక్షాలు లేకుండా చేయాలని ప్రయత్నించారు. జిల్లా ఎస్పీ చందనా దీప్తి పర్యవేక్షణలో, కె. శివరాం రెడ్డి నల్గొండ డిఎస్పీ ఆధ్వర్యంలో కె. నాగరాజు సిఐ నార్కట్‌పల్లి, ఎస్సై ఎన్ అంతిరెడ్డి, నార్కట్‌పల్లి సిబ్బంది, ఎఎస్సై ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ రాము, మధు, కానిస్టేబుల్ శివ, గిరి, తిరుమలేష్ ఇట్టి కేసును ఛేధించినందుకు డిఎస్పీ వారిని అభినందించారు.

# సిఎంఆర్ చెల్లింపు లక్ష్యాన్ని ఏప్రిల్ చివరి నాటికి పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

నల్గొండ జిల్లా బ్యూరో



గురువారం ఆమె మిర్యాలగూడ రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో రైస్ మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ 2023–24 వానాకాలానికి సంబంధించిని సీఎంఆర్ ప్రతిరోజు 4000 మెట్రిక్ టన్నులు ఇవ్వాల్సి ఉండగా, మిల్లర్లు 50 శాతం మాత్రమే చెల్లిస్తున్నారని అలా కాకుండా సిఎంఆర్‌ను తక్షణమే 100 శాతానికి పెంచాలన్నారు. ఇంకా 186000 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ ఇవ్వాల్సిందని తెలిపారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మేనేజర్ నాగేశ్వర రావు, మిర్యాలగూడ ఆర్డీఓ శ్రీనివాస్‌రావు, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, నల్గొండ అధ్యక్షులు నారాయణ, పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కేసుల సత్వర పరిష్కారానికి నూతన కార్యవర్గం సహకరించాలి

## హుజూర్‌నగర్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్



హుజూర్ నగర్ మేజర్ న్యూస్: కేసుల సత్వర పరిష్కారానికి నూతన బార్ అసోసియేషన్ కార్యవర్గం సహకరించాలని హుజూర్‌నగర్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. గురువారం పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం పదవీ బాధ్యతలు చేపట్టి ప్రమాణ స్వీకారం చేశారు. అంతకు ముందు ప్రోటెం స్పీకర్‌గా సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావును న్యాయవాదులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ప్రోటెం స్పీకర్ నూతన కార్యవర్గం చేత పదవి స్వీకార ప్రమాణం చేయించారు. నూతన అధ్యక్షుడిగా సాముల రామిరెడిడ, ప్రధాన కార్యదర్శిగా జక్కుల వీరయ్య, సంయుక్త కార్యదర్శులుగా భూక్య నాగేష్ రాథోడ్, కానూరు ప్రదీప్తి, గ్రంథాలయ కార్యదర్శిగా చిత్రం విశ్వనాథం, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శిగా

మిగతా 2లో

సూర్య



# బిజెపి గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా అశోక్ కుమార్




భువనగిరి మేజర్‌న్యూస్ః యాదాద్రిభువనగిరి జిల్లా బిజెపి గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా ఆశోక్ కుమార్‌ను నియమిస్తు నియామకపు ఉత్తర్వులను జిల్లా బిజెపి అధ్యక్షులు పాశం భాస్కర్ అందించారు. ఈ సందర్భంగా మాటలాడుతు తనపై పమ్మకం ఉంచి తనకు ఈ పదవిని ఇచ్చినంకు జిల్లా బిజెపి అద్యక్షులు పాశం భాస్కర్‌కు మరియు జిల్లా గిరిజన మండల అధ్యక్షులు చత్రు నాయక్‌కు జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు అజ్మీం కిషన్ నాయక్ ధన్యవాదంలు తెల్పారు. పార్టీ అబివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని తెల్పారు. ఈ కార్యక్రమములో గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్య నరేష్ నాయక్ తదితరులు పాల్గోన్నారు.

# సుదర్శన హోమంలో పాల్గోన్న మురళీదర్ రావు



భువనగిరి, మేజర్‌న్యూస్ ః ముత్తిరెడ్డి గూడెంలో మల్లెల నర్సింగ్ రావు ఆద్వర్యంలో జరిగిన సుదర్శన హోమంలో జాతీయ బిజెపి నాయకులు, మధ్యప్రదేశ్ ఇంచార్జ్ మురళీదర్ రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు రవీందర్ తదితరులు పాల్గోన్నారు.

## నూతన వధువరులకు

# రూ. 25 వేల ఆర్దిక సహాయం అందించిన "పోలిశేట్టి ఫౌండేషన్"

భువనగిరి, మేజర్‌న్యూస్ ః యువ నాయకుడు, సామాజిక వేత్త, మాజీ కౌన్సిలర్, జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ పోలిశేట్టి అనిల్ కుమార్ నిత్యం పేదలను తన స్దాపించిన "పోలిశేట్టి ఫౌండేషన్" ఆద్వర్యంలో ఆదుకుంటు ఉన్నారు. అన్న ఆపదలో ఉన్నాము అంటే నేను ఉన్నాను అని పలికే ప్రజా ప్రతినిధి. ఇప్పటికే ఎంతో మందికి ఆర్దిక సహాయం అందించిన గొప్ప వ్యక్తి అనిల్ కుమార్. అందులో భాగంగా అర్బన్ కాలనీ-1వ వార్డుకు చెందిన కాంగ్రేస్ సీనియర్ నాయకులు, తన వ్యక్తిగత అనుచరుడు వీరవేల్లి సంతోష్ చారి ప్రధమ కుమార్తె సుష్మ వివాహం సందర్బంగా నూతన వధువరులను ఆశీర్వాదించి, తన పోలిశేట్టి ఫౌండేషన్ ద్వార రూ॥ 25వేల ఆర్దిక సహాయంను అందిచారు. ఈ కార్యక్రమములో పోలిశేట్టి సతీష్ కుమార్, పత్తి రమేష్, వస్తువుల అభినేయ, సాయి, కిరణ్ తదితరులు పాల్గోన్నారు.



# రామన్నపేట ఎంపిపి కన్నెబోయిన జ్యోతి బలరాం తన పదవికి రాజీనామా



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండల ప్రజాపరిషత్ అర్జక్షురాలు కన్నెబోయిన జ్యోతి బలరాం మండల ప్రజా పరిషత్ చైర్మన్ పదవికి రాజీనామా చేసినాట్లు, ఆమె గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు. తన రాజినామా పత్రాన్ని జిల్లా పరిషత్ సిఇఒకి అంద జేశానని, తన రాజీనామాను ఆమె సానుకూలంగా స్పందించి ఆమోదించారని, కన్నెబోయిన జ్యోతి బల రాం అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను రాజీనామా ఎందుకు చేయడం వచ్చిందంటే మండల ప్రజా పరిషత్ చైర్మన్‌గా నాలుగున్నర సంవత్సరాలు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో తన వంతు కృషిగా మండలంలో చాలా అభివృద్ధి పనులు చేసినా మని, మొన్న జరిగిన మండల ప్రజా పరిషత్ సమావేశంలో అధికార పార్టీ ఎంపీటీసీలు నాపై దుష్ప్రచారం చేసి ఒక బీసీ మహిళ అని చూడకుండా ఇష్టం వచ్చినట్టు నానా బూతులు తిడుతూ నన్ను ఎగతాళి చేశారని కొన్ని పార్టీల నాయ కులకు మింగుడు పడక అధికార దాహంతో మా పార్టీ ఎంపీటీసీలను అధికార పార్టీ వాళ్ళు పై అవిశ్వాసం పెట్టడం జరిగిందని, ఈ మూడు నెలల్లో ఒక పదవి కాక్షతో తనను ఎన్నో విధాలుగా మహిళా అని చూడకుండా సర్వసభ్య సమావే శంలో అవహేళన చేశారని, దానికి గాను నేను గురువారం ఎన్నో ఇబ్బందులకు గురై రాజీనామా చేశానని, ఇన్ని రోజులు నాకు సహకరించిన మండల ప్రజలకు, కన్నెబోయిన జ్యోతి బలరాం అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మేన్స్ సెలూన్ ప్రారంభం

## కార్పొరేట్ స్థాయి అయాన్ మెన్స్ సెలూన్ ప్రారంభం



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణంలో మొట్టమొదటిసారిగా కార్పొరేట్ స్థాయిలో అత్యంత ఆధునిక పరికరాలతో ఏర్పాటు చేసిన ఆయాన్ మెన్స్ సెలూన్‌ను బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు ప్రముఖ రియాల్టర్ ఆమంచి రాజలింగంతో కలిసి గురువారం రామగిరి సెంటర్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా సెలూన్ నిర్వాహకులు బజరంగ్ ప్రసాద్ మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో ఈ సెలూన్‌ను ప్రారంభించామని హైదరాబాద్ వెళ్లకుండా నల్లగొండ పట్టణంలోనే ప్రొఫెషనల్ హెయిర్ కట్, హెడ్ మసాజ్, డాండ్రఫ్, ఫేషియల్స్, వంటి చర్మ సంబంధ సమస్యలకు కూడా సెలూన్‌లో సరి చేయబడును అని తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చెసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో షాపు నిర్వాహకులు బజరంగ్ ప్రసాద్ టిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమాన్యు శ్రీనివాస్, సంతోషిమాత టెంపుల్ చైర్మన్ లకడాపురపు వెంకటేష్, కొండూరు సత్యనారాయణ.

# కేసుల సత్వర పరిష్కారానికి నూతన కార్యవర్గం సహకరించాలి

(మొదటిపేజీ తరువాయి)

గుగులోతు వెంకటేష్ నాయక్, కార్యవర్గ సభ్యులుగా ఉదారి యాదగిరి, కమతం నాగార్జున, షేక్ సైదా హుస్సేన్, నాగేందర్ నాయక్, గొట్టె ప్రశాంత్, తండు హరికృష్ణ, రామినేని వెంకటేష్‌లకు ఎన్నిక ధృవీకరణ పత్రాలను ముఖ్య ఎన్నికల అధికారి మంత్రి ప్రగడ సుందర రాఘవరావు, సహాయ ఎన్నికల అధికారి వట్టికూటి అంజయ్యలు అందజేశారు. అనంతరం జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌ను వారి ఛాంబర్‌లో నూతన కార్యవర్గం మర్యాద పూర్వకంగా కలవడంతో న్యాయమూర్తి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొలువుదీరిన నూతన కార్యవర్గ సభ్యులను పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పట్టణ ప్రముఖులు గజమాల, శాలువాలు, పూల దండలు, బోకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదుల, న్యాయశాఖ సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్స్ ప్రముఖులు పాల్గొన్నారు.

# రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎంఎ.మజీద్ ఏకగ్రీవ ఎన్నిక



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఎంఎ మజీద్, ఉపాధ్యక్షుడిగా గాలి లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా కేమ రామదాసు, సహాయ కార్యదర్శిగా దంతూరి సత్తయ్య, లైబ్రరీ కల్చరల్ సెక్రటరీగా సుక్క శ్రవణ్ కుమార్, కోశాధికారిగా మామిడి వెంకట్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సంగిశెట్టి బాలరాజు, నోముల స్వామి, బి.దినేష్ కుమార్‌లను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల అధికారి పంతంగి శోభన్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పి యాదగిరి స్వామి, యాపాల కృష్ణారెడ్డి, కంపాటి యాదగిరి, దూసర్ల నరేంద్ర రావు, పంతంగి శోభన్ బాబు, జినుకల ప్రభాకర్, ఉయ్యాల హనుమంతు గౌడ్, బాసరాజు అశోక్ కుమార్, నకిరేకంటి మొగులయ్య, బర్ల డేవిడ్, పాల్వంచ జగతయ్య, యాదసు యాదయ్య, ఏళ్ల శ్రీశైలం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి

## పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అందిస్తున్న సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం అన్నారు. గురువారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని టై అండ్ డై భవనంలో ఏర్పాటు చేసిన బ్యాంక్ 48వ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ 29 ఫిబ్రవరి 2024 నాటికి బ్యాంకు యొక్క మొత్తం డిపాజిట్ 197.87 కోట్లు కలవని అలాగే బ్యాంకు మంజూరు చేసిన రుణాలు మొత్తం 109.71 కోట్లు కలవని తెలిపారు. ఖాతాదారులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని కోరారు. బ్యాంక్ సీఈవో సీత శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంకు ప్రస్తుతం 9 బ్రాంచ్ లు కలిగి ఉన్నదని సైబర్ మోసాల పట్ల ఖాతాదారులు అందరు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన బత్తుల యాదమ్మ, కొండమడుగు శివ, పర్వతం మల్లేష్‌లకు ప్రమాద బీమా ఒక్కొక్కరికి రూ.లక్ష చెక్కు లను న్యూ ఇండియా ఇన్సూరెన్స్ వారి సౌజన్యంతో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సూరపల్లి రమేష్, డైరెక్టర్లు సీత దామోదర్, భోగ విజయ్ కుమార్, చిక్క కృష్ణ, పున్న లక్ష్మీనారాయణ, కొండమడుగు ఎల్ల స్వామి, కడవేరు కవిత, పిల్లలమర్రి అర్చన, రాపోలు వేణు, బిట్ల భాస్కర్, మాజీ చైర్మన్ కర్నాటి పాండు, టైం అధ్యక్షులు భారత లవ కుమార్, కర్నాటి బాలరాజు, బ్యాంకు వ్యవస్థాపకులు, గత పాలకవర్గ సభ్యులు, ఖాతాదారులు, వాటాదారులు, వివిధ శాఖల మేనేజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉరివేసుకొని యువకుడు మృతి



బీబీనగర్,మేజర్,న్యూస్ః ఉరి వేసుకొని యువకుడు మృతి చెందిన సంఘటన గురు వారం మండల పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం పోచంపల్లి మండలం పిలాయిపల్లి గ్రామానికి చెందిన మిర్యాల నరసింహ(26) తన వ్యక్తిగత కారణాల వలన ఉదయం మండలకేంద్రంలోని పంచముఖి వెంచర్‌లోని హైటెన్షన్ విద్యుత్ కరెంట్ లైన్ స్తంబానికి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.హైటెన్షన్ విద్యుత్ కరెంట్ స్తంబానికి వేలాడుతున్న మృత దేహాన్ని అటు వైపు పొలం వద్దకు వెలుతున్న రైతులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు.వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కిందకు దించి పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు.మృతుడి తల్లి మిర్యాల చంద్రమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

# అదుపుతప్పి లారీ బోల్తా

## ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో ఏర్పడిన విద్యుత్ అంతరాయం



నూతనకల్, మేజర్‌న్యూస్ : అదుపుతప్పి లారీ బోల్తా పడి పక్కన గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడిన సంఘటన గురువారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ నందు గల జాతీయ రహదారి (365) పై చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏపీ 39 టిఎన్ 5477 నెంబరు గల 10 టైర్ లారీ ఎర్రమట్టి లోడుతో వెలుతు అదుపుతప్పి బోల్తాపడడంతో ప్రక్కనగల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం అయి రెండు గంటల పాటు విద్యుత్తుకు అంతరాయం ఏర్పడిందని, కాగా లారీ డ్రైవర్‌కు చిన్న గాయాలయ్యాయని ఎవరికి ఎలాంటి ప్రమాదం సంభవించలేదని ఎస్ఐ జూకురు సైదులు తెలిపారు.

# దేవరకొండ పట్టణంలో వీధి కుక్కల దాడి

## పలువురికి తీవ్రగాయాలు

## సమాచారం ఇచ్చిన పట్టించుకోని మున్సిపల్ అధికారులు



దేవరకొండ మేజర్ న్యూస్ః దేవరకొండ పట్టణంలో వీధి కుక్కలు విపరీతంగా పెరిగోపోయాయి. అవి ఎప్పుడు, ఎలా దాడి చేస్తాయోనని ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. వాసవి బజార్లో బుధవారం సాయంత్రం వీధి కుక్క పలువురిని గాయపరిచింది. కర్నాటి పద్మ, జల్లా హరీష్, శీల శ్వేత, పద్మావతి, పవన్‌తో పాటు నలుగురు చిన్నారులను కుక్క కరిచిందని, బాధితులు తెలిపారు. మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు నీల రవి కుమార్ తెలిపారు.

# మోదీ పాలనలోనే అభివృద్ధి సంక్షేమం

## బిజేపీ మండల అధ్యక్షులు పెంబల్ల జానయ్య







మునుగోడు, మేజర్‌న్యూస్ : మోడి పాలనలోనే అభివృద్ధి సంక్షేమం జరుగుతుందని బిజేపీ మండల పార్టీ అధ్యక్షులు పెంబల్ల జానయ్య అన్నారు. గురువారం మండలం లోని కలకుంట్ల, చల్మెడ, కొంపెల్లి గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు పెంబల్ల జానయ్య ఆధ్వర్యంలో బూతు కమిటీ సమావేశాలు నిర్వహించి బూతు కమిటీలను ఏర్పాటు చేశారు. అనంతరం బూతు కమిటి సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్, జిల్లా కార్యదర్శి బుడిగ అశోక్ గౌడ్, బిజెవైయం జిల్లా కార్యదర్శి పులకరం సైదులు, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు మాదగోని నరేందర్ గౌడ్,బిజెపి నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బండారు యాదయ్య (బొబ్బిలి), సీనియర్ నాయకులు మేక మాధవరెడ్డి, కర్నాటి శేఖర్, వీరమల్ల సురేష్, మొగుదుల లింగస్వామి గౌడ్ పాల్గొన్నారు.బూతు కమిటీ అధ్యక్షులుగా కర్నాటి రమేష్, దాం లింగస్వామి, సుర శ్రీశైలం, వడ్డేపల్లి శంకర్‌లు ఎన్నికయ్యారు.

# మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



గరిడేపల్లి మేజర్ న్యూస్ః గురువారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ అధ్యక్షతన పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరిగింది. అధికారుల పనితీరుపై పనులపై సమీక్ష నిర్వహించారు. సంఘ బంధాలలో వివోఏల పనితీరుపై సభ్యులు పలు ఆరోపణలు చేశారు. కొందరు వివోఏలు డబ్బులను బ్యాంకులో జమ చేయడం లేదని, వడ్డీ మాఫీ వారి వల్ల రావడం లేదని ఆరోపణ చేశారు. మిషన్ భగీరథ విద్యుత్ శాఖ వ్యవసాయ శాఖ పలు శాఖల పనితీరుపై సమీక్ష జరిగింది. ఎంపీపీ సుజాత శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డి సహాయ సహకారాలతో 89 లక్షల రూపాయలను తక్షణమే విడుదల చేశారని త్రాగునీటి అవసరాలు అత్యవసర పనుల కోసం విడుదల చేశారని ప్రభుత్వం వచ్చి 3 నెలలు అయినా అన్ని గ్యారెంటీలను అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని కొనియాడారు. రేషన్ కార్డుల విషయంలో సింగిల్ విండో చైర్మన్ శంబిరెడ్డి వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వం ఈ దిశగా చొరవ చూపాలని కోరారు. ఎంపీటీసీలు సందీప్, పరమేష్, శ్రీనివాస్ రెడ్డి, కడప విశాఖ, మేకల స్రవంతి, పలువురు సభ్యులు, మండల స్థాయి అధికారులు, ఎంపీఓ, ఏవో,ఎంఈవో, ఏఈ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎస్ఆర్‌కె మూర్తి





కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎస్ఆర్‌కె మూర్తి 59 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. 106 ఓట్లు పోల్ కాగా ఒక ఓటు చెల్లలేదు, ఎస్ఆర్‌కె మూర్తికి 82 ఓట్లు రాగా, రాజన్నకు 23 ఓట్లు వచ్చాయి. క్రీడా కార్యదర్శిగా పోలూరి హేమలత 18 ఓట్ల మెజార్టీతో, 1వ కార్యవర్గ సభ్యుడిగా దొడ్డా శ్రీధర్ 8 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఎన్నికల ప్రధాన అధికారి వేజెళ్ల రంగారావు, ఉప ఎన్నికల అధికారి షేక్ జానీ పాషా, సహాయ ఎన్నికల అధికారి ఆవుల మల్లిఖార్జునరావు తెలిపారు. నూతన కార్యవర్గానికి సీనియర్ న్యాయవాదులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, దేవబత్తిని నాగార్జునరావు, మేకల వెంకట్రావు, గాలి శ్రీనివాస్ నాయుడు తదితరులు అభినందనలు తెలిపారు.

పలువురు అభినందనలు తెలిపారు.

**నూతన కార్యవర్గం వివరాలివే**

బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎస్ఆర్‌కె మూర్తి, ఉపాధ్యక్షుడిగా గట్ల నర్సింహారావు, ప్రధాన కార్యదర్శిగా రామిరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా సరికొండ హనుమంతరాజు, కోశాధికారిగా కోదూరు వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలి

## ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూర్, మేజర్‌న్యూస్ ః ప్రభుత్వం ఏర్పాటు చేసే దాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని దళారులను ఆశ్రయించి మోసపోవద్దని మందుల సామేల్ అన్నారు. గురువారం మోత్కూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలెక్టర్ సంబంధిత అధికారులు త్వరతగతిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు నష్టం జరగకుండా చూడాలన్నారు. ప్రైవేటు వ్యక్తులు విచ్చలవిడిగా ఏర్పడి వేబ్రిడ్జిలు, కొనుగోలు కేంద్రాలు పెట్టి రైతులను దోపిడి చేస్తున్నారన్నారు. క్వింటాకు 2 కిలోల తరుగుతో పాటు తప్పుడు తూకాలు, తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. ఐకెపి, పిఎసిఎస్ కేంద్రాల్లో తాలు పేరుతో తరుగుతీస్తూ రైతులకు కటింగ్ పెడుతున్నారని, గన్నీ బ్యాగులు, పురుకోస ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేస్తుండగా వాటిని రైతులకు విక్ర యిస్తున్నారని, వాటిని ఉచితంగా అందజేయాలన్నారు. ధాన్యం విక్ర యించిన తనకే నాలుగు క్వింటాల ధాన్యం తూకంలో తేడా వచ్చిందని అధికారులు విరివిగా తనిఖీలు చేపట్టాలని కోరారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి అవకాశం ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోనియాగాంధీ, ముఖ్యమంత్రి, మంత్రులకు అభినందనలు తెలిపారు. కిరణ్ కుమార్ రెడ్డిని బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించుకొని చరిత్ర సృష్టించాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకకులు అవిశెట్టి అవిలిమల్లు, డాక్టర్ జి లక్ష్మి నర్సింహ్మారెడ్డి, గుండగోని రామచంద్రు గౌడ్, జి. నర్సింహ్మా, మల్లారెడ్డి స్వామి నాయుడు, ఆనందమ్మ, సురేష్, వీరస్వామి, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# భువనగిరి ఖిల్లా పై కాంగ్రెస్ జెండా ఎగురుతుంది

## యువజన కాంగ్రెస్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : భువనగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ అభ్యర్థి గా శ్యామల కిరణ్ కుమార్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ప్రకటించడంతో పార్లమెంటరీ స్థాయి యువజన కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ నాయకుల సమన్వయం తో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు తథ్యం అన్నారు. భువనగిరి పార్లమెంట్ లో పరిధిలోని తుంగతుర్తి నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజారిటీతో గెలుపు సాధిస్తామని అన్నారు. మోడీ దేశాన్ని పరిపాలించడంలో వైఫల్యం చెందారని అన్నారు. కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు పెద్ద బోయిన అజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఓరిగంటి సత్యనారాయణ, మండల పార్టీ నాయకులు పెండెం రామ్మూర్తి, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ కొండరాజు, ఎస్సీ సెల్ నాయకులు మాచర్ల అనిల్, బొంకూరి రమేష్, తడకమల్ల పరుశురాం, మండల మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి అబ్దుల్, యువజన జిల్లా కాంగ్రెస్ నాయకులు అక్కినపల్లి నరేష్,ఎస్టీ సెల్ నాయకులు గుగులోతు దీప్లా నాయక్, భూక్య మధు, బానోత్ బాలు, భూక్య మల్లు పాల్గొన్నారు.

### భగత్ సింగ్ స్ఫూర్తితో

# మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

## భగత్ సింగ్ 93వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

నూతనకల్, మేజర్‌న్యూస్ : భగత్‌సింగ్ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు పిడమర్తి భరత్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా మార్చి 29న జరిగే సభను జయప్రదం చేయాలని కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌లు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, భారతదేశ విముక్తి కోసం, స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం తమ విలువైన ప్రాణాలను భారత జాతికి అంకితం ఇచ్చారని, ఉరితాడును ముద్దాడి అమరుల య్యారన్నారు. భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల స్ఫూర్తితో యువత యువజన పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. అమెరికా, రష్యా సామ్రాజ్యవా దానికి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు.దేశంలో రోజురోజుకీ మతోన్మాదం, ఫాసి జం పెరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యను పరిష్కరిం చడంలో విఫలం అయ్యారన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత పెడదారి పడుతున్నారు. సమానత్వం, సమ సమాజ స్థాపన కోసం జరుగుతున్న పోరాటంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. సామ్రాజ్య వాదానికి, పెట్టుబడిదారీ విధానానికి, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం దోపిడీ, పీడన లేని నూతన వ్యవస్థ కోసం యువతీ యువకులు తిరుగుబాటుకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్,రాజు గురు సుఖదేవ్ ల వర్ధంతులను పి.డి.ఎస్.యూ.-పి.వై.ఎల్. ఆధ్వర్యంలో గ్రామగ్రామాన, వాడవా డనా జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడియస్‌యు నాయకులు వేంకటేష్, మనోజ్ శివ, గోపి, బన్నీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



రామన్నపేట, మేజర్‌న్యూస్ : టిఆర్ఎస్ మండల మహిళా విభాగం మండల అధ్యక్షురాలు గంజి బాలమని కూతురు వివాహం రామన్నపేట పట్టణ కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో జరిగింది. వివాహానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరు మర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పోతరాజు సాయి కూమార్, కార్యదర్శి జడ సంతోష్, నాయకులు ఆవుల శ్రీధర్, జాల అమరేందర్ రెడ్డి, జడల శాంతి, పావురాల నరసింహ, కుక్కు సాయి, మహేష్ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



చింతపల్లి, మేజర్‌న్యూస్ : కుర్మేడు గ్రామానికి చెందిన అనంతుల మల్లేష్ గౌడ్ సుజాత కుమార్తె రోహిణి-నాగరాజు గౌడ్ వివాహానికి నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

### ఆస్తి పన్ను బకాయిల పెనాల్టీ పై

# 90 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

## మున్సిపల్ కమీషనర్ వీరారెడ్డి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2017-18 ఆర్థిక సంవత్సరం నుండి 2022-23 వరకు గల ఆస్తి పన్ను బకా యిల పెనాల్టీల పై 90 శాతం రాయితీని ప్రకటిం చిందని ఈ అవకాశాన్ని పట్టణ ఆస్తి పన్ను యజ మానుదారులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి గురువారము ఆయన ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశము కేవ లము 3 రోజులు మాత్రమే ఉందన్నారు. ఇచ్చిన గడువు లోపు కట్టని యెడల ఇట్టి డిస్కౌంట్ కోల్పోవడమే కాకుండా పూర్తి ఫెనాల్టీ తో చెల్లించాలన్నారు. కావున ఇట్టి అవకాశాన్ని పోచంపల్లి పట్టణ ఆస్తి పన్ను యజ మానుదారులు ఆస్తి పన్ను బకాయిలను మీ సంబంధిత బిల్ కలెక్టర్ వద్ద గానీ లేదా మునిసిపల్ కార్యాలయం వద్ద కానీ చెల్లించి రశీదు పొందాలని తెలిపారు. లేని యెడల మునిసిపల్ చట్టం-2019 ప్రకారం మీ ఇంటిని సీజ్ చేయబడునని, నల్లా కనెక్షన్ తొలగించబడునని వారు తెలిపారు. అదేవిధంగా 2024-25 ఆర్థిక సంవ త్సరంనకు దుకాణదారులు లైసెన్స్ లు మార్చి 31 వరకు తీసుకోవాలని అన్నారు. లేనియెడల ఏప్రిల్ 1 నుండి 25 శాతం పెనాల్టీతో చెల్లించాలని తెలిపారు.

# ప్రపంచ దిక్సూచి బిజెపి మోడీ

## నల్గొండ బిజెపి అభ్యర్థి సైదిరెడ్డి




నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : మోడీ మూడవ సారి ప్రధాని అవుతాడని నల్గొండ బిజెపి అభ్యర్థి సైదిరెడ్డి అన్నారు. గురువారం బిజెపి కార్యాలయం లో విలేకరుల తో మాట్లాడితూ బిజెపి పార్టీ దేశంలో ఎదురు లేదని హిమాచల్ ప్రదేశ్ లో యమ్. యల్. ఏ లకుఎదురు లేకుండా పోయింది నల్గొండలో ఎంపిగా అత్యధికముగా మెజారిటీతో గెలిపిచాలని అయినా అన్నారు. నేను ఎన్నో దేశాలు తిరిగాను మోడీ ప్రభంజనం చూసి నేను పేద ప్రజలకు సేవ చేయాలంటే బిజెపి పార్టీ లో చేరాను రాష్ట్రములో బిఆర్‌యస్ పార్టీ కనుమరుగయ్యే పరిస్థితి వచ్చింది అని కాంగ్రెస్ పార్టీ అబద్దాలు ప్రచారాలు చెయడం ద్వారా అధికారం లోనికి వచ్చింది రెండు పార్టీ లకు డిపాజిట్ రాదని బిజెపి పార్టీ 400సీట్లు గెలుస్తుంది అని దానిలో నల్గొండ ఉంటుంది అని అయినా అన్నారు ఈ విలేకరుల సమావేశం లో జిల్లా అధ్యక్షులు నాగం. వర్షిత్ రెడ్డ్, గోలి మధు సుదను రెడ్డ్, పొతేపాక సాంబయ్య, బండారు ప్రసాద్, శ్రీదేవి రెడ్డి, ముని కుమార్, గడ్డం మహేష్ లు పాల్గొన్నారు.

# కార్యకర్తల అభిప్రాయం సేకరించిన పిల్లి రామరాజు యాదవ్




నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : కార్యకర్తల అభీష్టం మేరకు నిర్ణయం అందరి అభిప్రాయాలతో భవిష్యత్ కార్యాచరణ. రెండు, మూడు రోజుల్లో రాజకీయ నిర్ణయాన్ని ప్రకటిస్తా పిల్లి రామరాజు యాదవ్. నేడు నల్గొండ పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలలో సమావేశం. భారీగా హాజరైన కార్యకర్తలు. అసెంబ్లీ ఎన్నికల్లో తనను నమ్మికొని తన వెంట నడుస్తున్న కార్యకర్తల అభీష్టం మేరకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుని నిర్ణయం తీసుకుంటానని నల్గొండ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ పిల్లి రామరాజు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో వచ్చే రాజకీయ పరిణామాలు, నిర్ణయాలపై కార్యకర్తల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో నన్ను నమ్మి నా వెంట నడిచిన కార్యకర్తల మేలు ఎప్పటికీ మర్చిపోలేని దన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ఎన్ని అడ్డంకులు ఎదురైన ధైర్యంగా ఎదుర్కొని ప్రజల్లోకి వెళ్లి దాదాపు 30 వేలకు దగ్గరగా ఓట్లను సంపాదించి ప్రజల హృదయాలను గెలుచుకోవడం కార్యకర్తల ద్వారానే సాధ్యపడిందని తెలియజేశారు. మన కార్యకర్తల భవిష్యత్ కోసం,మన ప్రజలందరికీ బాగు కోసం రాజకీయ నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అందుకే నా ఊపిరి లాగా నాతో ఉంటున్న మీ అందరి అభిప్రాయాల మేరకు నిర్ణయం తీసుకుంటాను. మీరు అందరూ దూర దృష్టితో ఆలోచించి, ప్రజలకు మరింత సేవ చేసి అండగా నిలబడేలా మన కార్యచరణ రూపొందించుకోవాలని కోరారు. నా ప్రాణ సమానమైన మీ అందరి నిర్ణయమే నాకు శిరోధార్యమని, మీ సలహాలు సూచనలు అనుగుణంగా భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని వెల్లడించారు. కార్యకర్తల అభిప్రాయం మేరకు ఒకటి రెండు రోజుల్లో భవిష్యత్తు రాజకీయ నిర్ణయాన్ని వెల్లడిస్తానని ప్రకటించారు. కార్యకర్తలు మాట్లాడుతూ మీరు ఏ నిర్ణయం తీసుకున్న స్వాగతిస్తామని తెలిపారు. ప్రజల అభీష్టానికి అనుగుణంగా మనల్ని నమ్మి మన వెంట నడిచిన ప్రజలకు మంచి జరిగేలా నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సుదర్శన హెూమం

### ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

### స్వామీజీలచే ప్రవచనాలు

### ఏడు రోజులు బ్రహ్మోత్సవాలు




చింతపల్లి, మేజర్‌న్యూస్ : గోడకండ్ల మాల్ వెంకటేశ్వరనగర్ కొండ పైనా ఉన్న శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభమైనట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్, ఆలయ ధర్మకర్తలు తెలిపారు. రెండో రోజు ఉదయము వేద బ్రాహ్మణులచే సుదర్శన హెూమం నిర్వహించారు. ఊరే లక్ష్మణ్ శ్రీదేవి దంపతులు, ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ దంపతులు, గోడకొండ్ల వేణుగోపాల్ స్వామి గుడి చైర్మన్ అంగరేకుల గోపాల్ లక్ష్మమ్మ దంపతులు, ఆలయ ధర్మకర్తలు మద్దేల కృష్ణ, గడ్డం ఆంజనేయులు, కే.లక్ష్మమ్మ, వేద బ్రాహ్మణులు, సీనియర్ నాయకులు అంగిరేకుల గోవర్ధన్ మాస భాస్కర్, గ్యార పోషయ్య, ఓంకార్, వ్యాపారస్తులు, ప్రజా ప్రతిని ధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు. బండారు సీతారాములు దంపతులు, మల్లోజు గోపి దంపతులు, పురోహితులు హరిబాబు శర్మ, పవన్ కుమార్ శర్మ, పాండియన్ శర్మ హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



దేవరకొండ మేజర్ న్యూస్ః మండలంలోని గుడ్డిలచ్చ తండా గ్రామానికి చెందిన రాత్లావత్ తావుర్య నాయక్ కుమారుడు రాజేందర్-స్వరూప వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే బాలునాయక్. ఈ కార్యక్రమంలో జాల నర్సింహ్మారెడ్డి, సిరాజ్‌ఖాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ఎంపీటీసీ బీక్కు నాయక్, జీవన్ రెడ్డి, మాజీ సర్పంచులు సర్య నాయక్, జర్పుల జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్ర బాలు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దుబ్బ చరణ్, ఉప సర్పంచ్ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శిగా సుంకర దీప్తి



నేరేడుచర్ల మేజర్ న్యూస్ః హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఎ న్ని క ల లో నేరేడుచర్లకు చెందిన న్యాయవాది సుంకర ప్రదీప్తి బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికై గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆమె బార్ అసోసియేషన్ సహాయకార్యదర్శిగా ఎన్నికైనందున పలువురు అభినందించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యదగిరిగిగుట్ట మండలం గొల్లగుడిసెల గ్రామంలో చుక్కల భారతమ్మ అనే మహిళా గుండెపోటుతో మృతి చెందగా ఆ సమయంలో రోధిస్తున్న తన కోడలు మంగమ్మ కూడా మృతి చెందగా తీవ్ర విషాదం నెలకొన్న ఆ కుటుంబాన్ని బుధవారం మంగమ్మ పిల్లలను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ చీర శ్రీశైలం, 8వ వార్డ్ కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## నూతన వస్త్రాలంకరణలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ గ్రామంలో సిరి ఫంక్షన్ హాలులో యాచారం వీరయ్య గౌడ్ కుమారులకు నూతన వస్త్రాలంకరణ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి, వైస్ ఎంపీపీ యాది గౌడు, మాజీ ఎంపీపీ రవి నాయక్ మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కమాల వెంకటయ్య గౌడ్, మాజీ అధికార ప్రతినిధి సిరాజ్ ఖాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెరా హరికృష్ణ, ఎంపీటీసీ బీక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభించనున్న మాజీ ఎమ్మెల్యే



మిర్యాలగూడ మేజర్ న్యూస్ః మిర్యాలగూడ టౌన్ సాగర్ రోడ్డులో గాంధీ బొమ్మ, రామాలయం ఆర్చి గుండా రెడ్డి కాలనీ నందు నూతనంగా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంబోత్సవం కలదు. కావున బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పట్టణ మరియు అన్ని మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్యవర్గం, గ్రామ, టౌన్ వార్డుల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, రైతు విభాగం, బీఆర్ఎస్ పార్టీ అభిమానులు సకాలంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కాగలరు.

## అంతరాష్ట్ర అధికారుల సమన్వయ సమావేశం

### వాడపల్లి చెక్‌పోస్ట్ తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ

### ఇరు రాష్ట్రాల నుండి అక్రమ మద్యం, నగదు సరఫరా కాకుండా పటిష్ఠ నిఘా

నల్గొండ జిల్లా బ్యూరో



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అంతరాష్ట్ర, సరిహద్దు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత ఇతర అధికారులతో వాడపల్లి ఇండియన్ సిమెంట్ ఫ్యాక్టరీ కాన్ఫరెన్స్ హాల్ నందు సమన్వయ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నందు అంతర్ జిల్లా సరిహద్దు, ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలలో 24/7 చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం జరిగింది. అక్రమ మద్యం, నగదు సరఫరా నియంత్రణ కొరకు చేపట్టాల్సిన చర్యల గురించి గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల రవణా నియంత్రణ నిఘా ఏర్పాటు, ఇరు రాష్ట్రాల పరస్పర సమాచారం పంచుకోవడం ద్వారా కట్టడి చేసేందుకు వీలుంటుందన్నారు. అనంతరం వాడపల్లి వద్ద ఏర్పాటు చేసిన సమీకృత చెక్‌పోస్ట్‌ను జిల్లా కలెక్టర్, ఎస్పీ తనిఖీ చేశారు. ఇరు రాష్ట్రాల నుండి అక్రమ మద్యం, నగదు సరఫరా కాకుండా పటిష్ట నిఘా పెడుతూ తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌లు, ఎస్పీలు ఆయా శాఖల అధికారులు, సిబ్బందికి సూచించారు.

## త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తాం

### ఎంపీడీవో కందాల గిరిబాబు



చిలుకూర్ మేజర్ న్యూస్ః గ్రామంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎంపీడీవో కందాల గిరిబాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన గ్రామ సభలో ఆయన మట్లాడుతూ గ్రామంలో మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నామని, గ్రామంలో నెలకొన్న సమస్యలు తెలసుకోవడానికి, సమస్యలపై మాట్లాడటానికి గ్రామ సభలు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. గ్రామంలో మంచినీటి, వీధి దీపాలు, అంగన్వాడీ సెంటర్లకు సొంత భవనాల సమస్యలు ఉన్నా గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకురావాలని, ఉపాధీ హామీ పనులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఏప్రిల్ ఒకటి నుండి ఉపాధి కూలీలకు రోజువారి వేతనం మూడు వందల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని, కూలీలు ఎఫ్ఏలు ఇచ్చిన మార్కింగ్ ప్రకారం పని చేయాలని గ్రామం నుండి ఎక్కువ పనులు కూలీలకు కల్పించాలని, అంగన్వాడీ కేంద్రాలకు స్థలాలు గుర్తిస్తే కలెక్టర్‌తో మాట్లాడి సొంతభవనాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ సభకు అన్ని శాఖల అధికారులు తప్పనిసరి హాజరుకావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్సే ఫరీఫుద్దీన్, ఎంపిటీసీ రమణ నాగయ్య, బిల్లు కలెక్టర్ ధర్మయ్య, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధి హామీ సీనియర్ మేట్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బీసీలను విస్మరిస్తే రాజకీయ పార్టీలపై తిరుగుబాటు తప్పదు

## – బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

## – సామాజిక న్యాయం పాటించకుంటేనే బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాం

## – ప్రజా పాలన పేరుతో కుల పాలన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

## – కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ స్థానాన్ని బిసిలకు కేటాయించాలి

## – సబ్బండ వర్గాల గడ్డ భువనగిరి గడ్డ



మునుగోడు, మేజర్‌న్యూస్ : బీసీలను విస్మరిస్తే రాజకీయ పార్టీలపై తిరుగుబాటు తప్పదు అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలో బీసీలకు సగం లోకసభ స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం, రాజకీయ సమానత్వం పాటిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ లోకసభ ఎన్నికల్లో బీసీలకు సగం పార్లమెంటు స్థానాలు కేటాయించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ సామాజిక న్యాయాన్ని తుంగలోకి తొక్కినందుకే బీసీలు బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టారన్నారు. సామాజిక న్యాయం పాటించకపోతే బిఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే కాంగ్రెస్ పార్టీ పడుతుందని ఆయన విమర్శించారు. సమానత్వం వారసత్వ కుటుంబ అగ్ర వర్గ కులాల రాజకీయాలు మానుకోవాలని జెండా మోసి జిందాబాద్ కొట్టిన నిజమైన కార్యకర్తలకు బీసీలకు రాజకీయ సమాన అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు.సబ్బండ వర్గాలు ఓట్లు వేసి గెలిపిస్తేనే అధికారంలోకి వచ్చినటువంటి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాలలో బిసిలకు కనీసం 9 స్థానాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ఏ రాజకీయ పార్టీలు కూడా అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఉదయ్‌పూర్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన పార్టీ ప్లీనరీ సమావేశంలో బిసి లకు జనాభా దామాషా ప్రకారం బిసి ప్రాతినిధ్యం కల్పించాలని తిర్మనించినన విషయాన్ని గుర్తుకు చేశారు.మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ లాంటి దొరల పాలను గద్దె దించడంలో సబ్బడ వర్గాలు కీలక పాత్ర పోషించాయి అన్నారు. బిసి లను విస్మరించే పార్టీలను బంగాళాఖాతంలో కలుపుతం అని తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి అవసరం అన్నారు.రాహుల్ గాంధీ భారత్ జోడీ యాత్ర లో చేసిన ప్రకటన గుర్తుకు చేశారు.వారు చెప్పిన మాటలు చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లు ఉందన్నారు.నల్గొండ జిల్లా అసెంబ్లీ ఎన్నికలలో ఒక బిసి ఎమ్మెల్యే తప్పితే మిగతా వారంతా ఒకటే సామాజిక వర్గం ఎమ్మెల్యేలు ఉన్నారన్నారు.ఎంపీ సీటు విషయంలో బిఆర్ఎస్, బిజేపీలు బిసి బిడ్డలకు ఇస్తే కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.సబ్బండ వర్గాలు కలిగిన గడ్డ భువనగిరి గడ్డ అన్నారు.బిసి లు అగ్ర వర్ణ కులాలకు వ్యతిరేకం కాదన్నారు.బిసి కులగణను చేయాలని రాహుల్ గాంధీ సూచించిన నిర్ణయం స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.రాబోయే రోజులలో బిసి లకు ప్రాధాన్యత ఇవ్వకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తెలిపారు.ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ కుల పాలన చేస్తున్నారని ధ్వజమెత్తారు.బిసి లకు తగిన న్యాయం చేస్తేనే చట్ట సభలో బిసి కులాల ఆత్మ గౌరవం పెరుగుతుంది అన్నారు.ఈ సమావేశంలో బిసి సంఘం నాయకులు బూడిద లింగయ్య యాదవ్ ఈదులకంటి కైలాష్,మేకల మల్లయ్య, గురిజా నర్సింహ గౌడ్ జాజుల సత్యనారాయణ గౌడ్ తది తరులు పాల్గొన్నారు.

# ద్వంద్వ నీతి

హాలియా, మేజర్‌న్యూస్ ః కేంద్రంలో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షాల రాజకీయ విన్యాసాలు ఆందోళనకరం. ప్రజా పరిపాలనను గాలికొదిలేసి, కార్పొరేట్లకు మద్దతునివ్వడం, వారి అడుగులకు మడుగులొత్తుతూ రూపొందించిన చట్టాలను యిష్టారాజ్యంగా రద్దుచేస్తూ రాజకీయకక్రకు శ్రీకారం చుట్టారు. ప్రజల భావోద్వేగాలతో ఆటలాడుతూ ప్రమాదకర చర్యలకు వూనుకుం టున్న వైనానికి, ప్రస్తుతం దేశంలో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలే ప్రత్యక్ష సాక్ష్యం. మతం పేర సామాన్య ప్రజల మధ్య విభేదాలు సృాఎష్టించి, విభజించి పాలించే బ్రిటిష్ రూల్‌ను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నది. తెలుగు రాష్ట్రాల పాలకపార్టీలు ఈ ప్రమాదాన్ని గుర్తించకపోవడం చాలా బాధాకరం. ముఖ్యంగా టీఆర్ఎస్ విషయానికొస్తే, ఎన్నికల ముందు ఒకలా, తర్వాత మరోలా వ్యవహరిస్తున్నది. దేశానికి ప్రమాదకర శక్తులు బీజేపీ, కాంగ్రెస్‌లేనని చెప్పిన టీఆర్ఎస్ స్వరంలో మార్పు స్పష్టంగా వినిపిస్తున్నది. కేంద్రంలోని బీజేపీ సర్కార్ రాష్ట్రాల హక్కులు, అధికారాలను సైతం తనకు దఖలు పరుచుకునే ప్రయత్నంలో అనేక చట్టాలను ఏకపక్షంగా రద్దుచేసింది.

ప్రత్యేక ప్యాకేజీ కోరుతున్న తెలంగాణతోపాటు ప్రత్యేక హోదా ఆశిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు పార్లమెంటులో కాశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పిస్తున్న 370 ఆర్టికల్‌ను ఎత్తేయడానికి మోడీ సర్కారుకు తోడ్పడ్డాయి. తద్వారా తాము కూర్చున్న కొమ్మను తాము నరుక్కోవడమే అయ్యింది. ఇలా అనేక ప్రజా వ్యతిరేక బిల్లులు, రాష్ట్రాల హక్కులను హరించే చర్యలకు బీజేపీ ప్రభుత్వానికి పార్లమెంటులో తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు రెండూ మద్దతునిచ్చాయి. ప్రధానంగా సమాచార హక్కు చట్టం కోరలు పీకేసీ, తాము ఆడిందే ఆటా పాడిందే పాటగా ప్రభుత్వాన్ని నడపాలని భావించారు మోడీ, షా ద్వయం. టీఆర్ఎస్, వైసీపీల మద్దతును కూడగట్టుకుని ప్రజావంచకంగా వ్యవహరించారు. ఆ బిల్లు సవరణతో ఆర్టీఐ కమిషనర్ల వ్యవహారాలకు సంబంధించిన అధికారాన్ని రాష్ట్రాలు కోల్పోయాయి. కమిషనర్ల జీతభత్యాలను నిర్ణయించడంతోపాటు, ఆ పోస్టుల పదవీకాలాన్ని ఎప్పుడంటే అప్పుడు కుదించే అధికారం, కమిషనర్లను యిష్టారాజ్యంగా తొలగించే, మార్చే అధికారాన్నీ కేంద్రం తన గుప్పిట్లో పెట్టుకుంది. రాజ్యసభలో సమాచార బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపాలని కోరిన టీఆర్ఎస్, ఆ తర్వాత లోక్‌సభలో మాటమార్చి యూటర్న్ తీసుకుని బీజేపీకి ఓటేసింది. అంటకాగింది. తలొంచింది. ప్రశ్నించడం మానేసింది.

ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మయిన హైదరాబాద్‌లోని ధర్నాచౌక్‌ను రద్దు చేయడం ద్వారా టీఆర్ఎస్ నియంతృాఎత్వ పోకడలను తనంతట తాను బయటపెట్టుకుంది. దీనిపై ప్రజాఉద్యమాలు వెల్లువెత్తి ధర్నాచౌక్ తిరిగి తనగొంతును వినిపిస్తున్నది. తాజాగా టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు రాష్ట్ర రాజధానిలో జరిగిన ఒక సభలో మాట్లాడుతూ "ప్రశ్నించే హక్కు.. ప్రాథమిక లక్షణం" అని వ్యాఖ్యానించారు. మరో అడుగు ముందుకేసి "నాతో ఉంటే దేశభక్తుడు.. లేకుంటే దేశద్రోహి ముద్ర" అనే రీతిలో బీజేపీ నేతృాఎత్వంలోని ఎన్డీయే సర్కారు వ్యవహరిస్తున్నదని కూడా విమర్శించారు. మంచిదే. ఆశ్చర్యంగా కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ, ప్రజలకు ఊతమిస్తున్న ఆర్టీఐ చట్టం కోరలు పీకేందుకు ఓటేసిన అంశం యిక్కడ గమనార్హం. అయితే టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ విషయంలో ఒక్కమాటా మాట్లాడకపోవడం, హుటాహుటిన ప్రత్యేకవిమానంలో తన ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్‌ని ఢిల్లీకి పంపి అనుకూలంగా ఓటేయించడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ప్రజావ్యతిరేక చట్టాలు, బిల్లుల విషయంలో బీజేపీని పార్లమెంటులో ప్రశ్నించకుండా, పోరాడకుండా ప్రజాస్వామ్యాన్ని ఎలా కాపాడగలు గుతారు? రాష్ట్రాల హక్కులను ఎలా రక్షించగలుగుతారు? బీజేపీ తెచ్చిన ఆర్టీఐ చట్టంలోని నిబంధనలు ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వాలకు ఏవిధంగా నష్టమో సవివరంగా చెబుతూ కేంద్ర సమాచార కమిషన్ మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్ తెలంగాణ, ఏపీ, ఒడిశా ముఖ్యమంత్రులకు స్వయంగా లేఖలు రాశారు. అయినా ఆయా రాష్ట్రాల సీఎంలకు చీమకుట్టినట్టయినా అనిపించలేదు సరికదా తమ అధికారాలను తామే కేంద్రానికి అప్పగించడంతోపాటు కాశ్మీర్ ప్రజలకు సమాచార హక్కు చట్టమే లేకుండా చేసిన చరిత్ర బీజేపీది, దానికి మద్దతిచ్చిన టీఆర్ఎస్, వైసీపీది కూడా. రాష్ట్రానికి ఆయా సమస్యల పరిష్కారం కోసం నిధులను రాబట్టడంతోపాటు నిజామాబాద్ ప్రజల చిరకాల కోరికయిన పసుపుబోర్డు ఏర్పాటుకు కేంద్రాన్ని నిలదీయడంలో టీఆర్ఎస్ విఫలమైంది. దేశంలో మతసామరస్యాన్ని చెరబడుతూ, యావత్ కాశ్మీర్‌ను ఓపెన్ ఎయిర్ జైల్ చేసిన బీజేపీకి వత్తాసు పలకడం ద్వారా టీఆర్ఎస్ ద్వంద్వ విధానాన్ని పాటిస్తున్నది. ఈ సంగతిని ప్రశ్నించడంలో తెలంగాణ రాష్ట్రాధినేత మిన్నకుండి పోతున్నారు. బీజేపీ వికృాఎత చేష్టలను, చర్యలను ప్రశ్నించడంలో, అడ్డుకోవడంలో టీఆర్ఎస్ పాత్ర అంతంత మాత్రమే... పైపైన తిట్టడం, కీలకాంశాల్లో చేతులు కలపడం, కారు కిందకు నీళ్లు రావడం ఖాయమని రాజ కీయ విశ్లేషకులే సెలవిస్తున్న సంగతి పరిశీలనలో ఉండాలి సుమా..!

# ముంచుకొస్తున్న ప్రమాదం

రోడ్డు ప్రమాదాలను అరికట్టే పేరుతో మోడీ సర్కార్ ప్రజలను మరింత ఆగాధంలోకి నెట్టేయబోతున్నది. ఇటీవల ఆమోదించిన మోటారు వాహన చట్ట సవరణ(ఎమ్‌వీ యాక్టు) బిల్లు సెప్టెంబర్ నుంచి అమలులోకి రాబోతుంది. దీనివల్ల నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై భారీగానే వడ్డన పడుతుంది. ఈ బిల్లు కోసం నాలుగేండ్లుగా కాషాయ ప్రభుత్వం పడుతున్న తాపత్రయం వెనుక రహస్యం ఏమిటన్న సందేహాలే ఇప్పుడు పటాపంచలయ్యాయి. భద్రత, సౌలభ్యం అంటూ రవాణా వ్యవస్థల్లో ప్రయివేటు శక్తులు, వ్యక్తులకు లబ్ది చేకూర్చేందుకు వాహన చట్ట సవరణ బిల్లును తెచ్చింది. బిల్లులో పేర్కొన్న సవరణలపై చాలా రాష్ట్రాలు అభ్యంతరం తెలిపాయి. ఇది తమ హక్కులను కాలరాయడమేనని స్పష్టం చేశాయి. కార్మిక సంఘాలు కూడా బిల్లును తీవ్రంగా వ్యతిరేకించాయి. కార్మికుల ఉపాధిని దెబ్బతీసే రీతిలో ఈ బిల్లును ఒప్పుకోబోమని తెగేసి చెప్పాయి. అయినా, వారి మాటను వినేందుకు మోడీ సర్కార్ సిద్ధం కాకపోవడం గమనార్హం. కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న విధానాలను, కార్పొరేట్లు, ప్రయివేటు సంస్థలకు రూట్లను అప్పగించడం వంటి వాటిని బిల్లులో నుంచి తొలగించేందుకు ససేమిరా అంటోంది. కేంద్రమంత్రి గడ్కరీ చెప్పినట్టు ఈ బిల్లుతో 2020 నాటికి ప్రమాదాలను సగానికి సగం తగ్గించడం మాట అటుంచి రవాణారంగాన్ని ప్రయివేటు చేతుల్లో కట్టబెట్టడం ఖాయం. లోక్‌సభలో పూర్తి మెజారిటీ, వివిధ పార్టీలను చీల్చి రాజ్యసభలో పెంచుకున్న బలంతో చాలా బిల్లులను మోడీ ప్రభుత్వం ఆమోదింపజేసుకుంది. ఎమ్‌వీ చట్ట సవరణ బిల్లు కూడా అందులో భాగమే.

మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చినకొత్తలోనే మోటారు వాహన చట్టం–2016ను లోక్‌సభలో ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. 2014లో రోడ్డు రవాణా, భద్రతా బిల్లు ఉండగా,, దానిపై వ్యతిరేకత రావడంతో పేరు మార్చి మోటారు వాహన చట్ట సవరణ బిల్లు–2016తో ముందుకొచ్చింది కేంద్రం. వాస్తవానికి 2014లోని బిల్లుకూ, 2016లోని బిల్లుకూ పెద్దగా తేడా లేదన్నది కార్మికసంఘాలు వాదిస్తూ వస్తున్నాయి. తర్వాత ఆయా రాష్ట్రాల సూచనలతో కొన్ని సెక్షన్లలో సవరణలు చేసినట్టు చెప్పినా బిల్లు కాపీని బహిర్గతం చేయలేదు. ఇటీవల ఉభయ సభల్లో ప్రవేశపెట్టిన సమయంలోనూ ముందస్తుగా బిల్లును సభ్యులకు అందించకపోవడం గమనార్హం. బిల్లులో ప్రధానంగా నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులపై భారీస్థాయిలో జరిమానాలు విధించడం, ప్రమాదానికి కారణమైన డ్రైవర్లపై చర్యలు తీసుకోవడం, జైలు పాలు చేయడం వంటి అంశాలు ఉన్నాయి. అదేవిధంగా బిజీగా ఉన్న రూట్లను ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు అనుమతించడం, అటువంటి రూట్లల్లో ఆర్టీసీ బస్సులను అనుమతించకపోవడం, థర్డ్‌పార్టీ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లను పెంచడం, వాహనాల విడిభాగాలు బ్రాండెడ్ వస్తువులే వాడటం, షావుల్లో స్థానిక ఉత్పత్తుల కొనుగోలుకు నిరాకరణ ఇలా ఎన్నో ప్రజా వ్యతిరేకమైన అంశాలను బిల్లులో కేంద్రప్రభుత్వం చేర్చింది. ఇవన్నీ ప్రజారవాణాను ధ్వంసం చేసేవే. దీనివల్ల ఆర్టీసీ మనుగడకు ప్రమాదం వాటిల్లనుంది. ఉదాహరణకు హైదరాబాద్ నుంచి విజయవాడ రూట్‌ను ప్రయివేటు వ్యక్తులు కొనుగోలు చేస్తే.. ఆ రూట్‌లో ఆర్‌టీసీ బస్సులు తిరగడానికి వీల్లేదు. ఇది లాభదాయకమైన రూట్లను ప్రయివేటుకు ఇచ్చేసి ఆర్‌టీసీని నిర్వీర్యం చేసే ప్రయత్నం తప్ప మరొకటి కాదు. ప్రభుత్వరంగ సంస్థలు నిర్వీర్యం కానున్నాయి. ప్రభుత్వఉద్యోగులకు భద్రత ఉండదు. సెక్షన్ 138ను సవరించడం ద్వారా సైకిల్, రిక్షా నడుపుతున్న వారి హక్కులు హరించబడతాయి. ఇప్పుడున్న అధికారాలతోనే పోలీసులు ముప్పతిప్పలు పెడుతున్నారు. కొత్త బిల్లుతో మరిన్ని చిక్కులు రావడం ఖాయం. చిన్నచిన్న షావులు పెట్టుకుని జీవనం సాగిస్తున్న లక్షలాది మంది భవితవ్యం రోడ్డున పడనుంది. అందుకే ఈ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తమవుతున్నది.

రోడ్డు భద్రత కోసమే ఈ బిల్లును తెచ్చామనీ దీనివల్ల ప్రమాదాలు తగ్గుతాయని కేంద్రమంత్రి గడ్కరీ చెబుతున్నారు. జరిమానాలు విధించడమే రోడ్డు భద్రతకు సరైన మార్గమని చూపడం దురదృాఎష్టకరం. ప్రమాదాలు జరగడానికి డ్రైవర్లనే బాధ్యులుగా చూపడం సరికాదు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో పాటు కాంట్రాక్టర్ల లోపాలున్నాయి. ముందుగా వాటిని సరిదిద్దాల్సిన అవసరం ఉంది. వాహనాలకు పర్మిట్‌లు, రిజిస్ట్రేషన్లు, లైసెన్సు ఇవ్వడం ప్రస్తుతం రాష్ట్రపభ్రుత్వాల పరిధిలో ఉన్నాయి. ఈ సవరణతో కేంద్రం పరిధిలోకి వెళ్లబోతున్నాయి. కేంద్రం ఏర్పాటు చేసే ఒక సంస్థ రిజిస్ట్రేషన్, లైసెన్సింగ్ రెండు ప్రక్రియలనూ ఔట్‌సోర్సింగ్ చేస్తుంది. అంటే రాష్ట్రాలకు ఉన్న హక్కులను కేంద్రం కాలరాయడమే. ఇది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం. బిల్లు విషయంలో కేంద్రం చెబుతున్న దానికి చేస్తున్న పనులకు పొంతనలేదు. ఇలాంటి ప్రమాదకరమైన బిల్లును తిప్పికొట్టాల్సిన అవసరం ఉంది. కోట్లాదిమంది కార్మికుల పొట్టకొట్టే బిల్లును నిలువరించేందుకు ప్రజలు సన్నద్ధం కావాలి.

# విద్యా ప్రయివేటీకరణ

కాశ్మీర్‌ను రావణకాష్టం చేయడానికి బీజేపీ సర్కారుకు ఓటేసిన రెండు తెలుగు రాష్ట్రాల పాలక పార్టీలూ ప్రభుత్వాలూ తాజాగా విద్యా ప్రయివేటీకరణకు తెరలేపాయి. ప్రస్తుతం పేదలకు ఉన్న అత్తెసరు అవకాశాలను అటు ఏపీ ప్రభుత్వం, ఇటు తెలంగాణ సర్కారు అందకుండా చేస్తున్నాయి. ఇప్పటికే విద్యా ఆరోగ్య రంగంలో ప్రయివేటీకరణ నేపథ్యంలో సామాన్య ప్రజలు అష్టకష్టాలు ఎదుర్కొంటున్న సంగతి తెలుసు. నిరుపేద విద్యార్థులకు చదువుకునే పరిస్థితులు దుర్లభం అవుతుండగా, మరోవైపు ఆరోగ్యం గాల్లో దీపంలా మారింది. దశాబ్దాలుగా ఆయా ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను ప్రోత్సహించ కుండా ప్రయివేటుకు పెద్దపీట వేస్తున్నాయి. ఈ తరుణంలో సమాజంలో 90శాతంగా ఉన్న సామాన్య పిల్లలకు చదువు గగన కుసుమమే అవుతున్నది. అందని మానిపండుగా మారింది.

ఇప్పటిదాకా పాఠశాలలు, కాలేజీలకే పరిమితమై ప్రయివేటీకరణ సాగగా, ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లోని పాలకపార్టీలైన టీఆర్ఎస్, వైసీపీ ప్రభుత్వాల విధానాల నేపథ్యంలో ఏకంగా ప్రయివేటు విశ్వవిద్యాలయాలే కొలువు దీరనున్నాయి. దీంతో నిరుపేద విద్యార్థులకు చదువుకోవడానికి గల అవకాశాలూ పరిస్థితులూ కృాఎశించిపోతున్నాయి. అలాగే చదువును ఖరీదు చేయగలిగిన ఉన్నత వర్గాలకే విద్య అందనుంది. విద్యావ్యవస్థను గాడిన పడేస్తానని, దారిలో పెడతానంటూ గాంభీర్యం మాటలు చెప్పిన టీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్, తొలుత బడ్జెట్‌లో విద్యారంగానికి దాదావు 10శాతం నిధులు కేటాయించారు. అయితే ఈ కేటాయింవులు గత ఏడాదిలో ఆరుశాతానికే పరిమితం కావడం గమనార్హం. దీనిని ప్రశ్నిస్తే, ప్రభుత్వ ప్రాధాన్యతలు మారాయంటూ మళ్లీ దాటవేత మాటలు చెప్పుకుంటూ వస్తున్నారు. రేషనలైజేషన్ ద్వారా పిల్లలు లేరనే సాకుతో రాష్ట్రంలో దాదావు 4వేలకుపైగా స్కూళ్లను మూసేసారు.

# నిధుల దుర్వినియోగంపై అడిగినందుకే ఎంపిపి కన్నెబోయిన జ్యోతి రాజీనామా

### దుబ్బాక ఎంపీటీసీ మాదూరి జ్యోతి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి మండల పరిషత్ నిధులను దుర్వినియోగం చేసి అధికారాన్ని అడ్డం పెట్టుకొని నిధులను మొత్తం కూడా సభ్యుల తీర్మానాలు, ప్రోసిడింగులు లేకుండానే పనులు చేసి,పనులు చేయని వాటికి కూడా చేసినట్లుగా సృష్టించి డబ్బులను దుర్వినియోగం చేశారని. ఆమె చేసిన అవినీతిపై చర్చ జరపాలని మండల పరిషత్ సమావేశంలో సభ్యులం దరం కోరామని, దుబ్బాక ఎంపీటీసీ మాదూరి జ్యోతి తెలిపారు. ఆమె పట్ల ఎంపీటీసీ సభ్యులు ఎవరు కూడా దురుసుగా మాట్లాడిన దాఖలాలు లేవని, ఈనేల 30వ తేదీన అవిశ్వాసంలో బలం నిరూపించుకోవడం కోసం బలం లేక,తన తప్పులు బయటపడతాయనే సాకుతోనే రాజీనామాకు సిద్ధమైందని, రాజీనామా లేఖలో ఎవరి ఒత్తిడి లేకుండా వ్యక్తిగత కాలంలో రాజీనామా చేశానని, చెబుతూనే అధికారం పార్టీ ఎంపీటీసీలు ఇబ్బందుల గురి చేశారని చెప్పడం సమంజసం కాదని ఆమె అన్నారు.

# వీధి వ్యాపారులు పుట్ పాత్ ఆక్రమిస్తే చర్యలు

### ట్రాఫిక్ ఎస్సై మల్లేష్







కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : వీధి వ్యాపారులు పుట్ పాత్ ఆక్రమిస్తే చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ అన్నారు. ప్రజల వాహనాలకు అంతరాయం కలిగించకుండా వ్యాపారాలు చేసుకోవాలని హితవు పలికారు. ఏఎస్సై కొంగర వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ ఖయ్యూం, సిబ్బంది పాల్గొన్నారు.

# నడిగూడేం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీపనుల సామాజిక తనిఖీ

నడిగూడేం,మేజర్‌న్యూస్:నడిగూడేం మండల పరిషత్ కార్యాలయం లో2022.23 ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీపనుల సామాజిక తనిఖీ నిర్వహించారు.ఈ



సంధర్భంగా డిఆర్‌డిఓ మధు సూధన రాజు ఉపాధి హామీ కూలీలకు చెల్లింపు రొక్కం, నిర్వహించిన పనుల వివరాల రికార్డులు తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్‌డిఓ శిరీష, అంబుడ్స్‌మెన్ లచ్చిరాం నాయక్,ఎంపిడిఓ ఇమామ్,విజిలెన్స్ అధికారి ఆశాలత, ఎపిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పట్టాభి రామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

### మేళ్ళచెర్వు కిరణ్, వర్తక సంఘం అధ్యక్షుడు మేళ్ళచెర్వు కిషోర్







కోదాడ, మేజర్ న్యూస్ : శ్రీమన్నారాయణ కాలనీలో శ్రీ పట్టాభి రామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. మేళ్ళచెర్వు కిరణ్, వర్తక సంఘం అధ్యక్షుడు మేళ్ళచెర్వు కిషోర్, కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. పైడిమర్రి వెంకటనారాయణ, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధు, వంగవీటి రామారావు, వెంకటనారాయణ, బ్రహ్మం, కిట్టు, శ్రీను, యాదా రమేష్, వాసవి, విద్యారాణి, పార్వతి, భారతమ్మ పాల్గొన్నారు.

# రన్ ఫర్ జీసస్ విజయవంతం చేయండి

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగల సందర్భంగా యూనైటెడ్ పాస్టర్స్ అండ్ క్రిస్టియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు రంగా ధియేటర్ సెంటర్ నుండి ఖమ్మం క్రాస్ రోడ్డు వరకు రన్ ఫర్ జీసస్ పేరుతో శాంతియుత ర్యాలీ నిర్వహిస్తామన్నారు. క్రైస్తవులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కోదాడ పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

### చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి





కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : కోదాడ పీఏసీఎస్ సర్వ సభ్య సమావేశం చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. కోదాడ పీఏసీఎస్ గురించి, రైతుల అవసరాల గురించి చర్చించారు. పలు అంశాలపై చర్చించారు. సీఈఓ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ బుడిగం నరేష్, రామారావు, పార్వతి, వెంకటేశ్వర్లు, గోబ్రా నాయక్, కమతం వెంకటయ్య, శెట్టి శ్రీనివాసరావు, చంద్రమౌళి, సీతారామయ్య, గుండపనేని ప్రభాకర్, రమాదేవి, బాబు పాల్గొన్నారు.

# రైతుబంధు, రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్న రైతాంగం

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో రైతుబంధు కోసం రుణమాఫీ కోసం రైతాంగం ఎదురుచూస్తుందని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగానికి ఏకకాలంలో రుణమాఫీని ప్రకటిస్తామని చెప్పి ఏకంగా ఐదేళ్లపాటు సాగదీస్తుందని అన్నారు. రైతులకు అన్యాయం చేసి మాట తప్పడంతో గత ప్రభుత్వాన్ని గద్దె దింపి కాంగ్రెస్ ప్రభుత్వన్ని ప్రజలు అధికారంలోకి తీసుకోవచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతాంగానికి గత ప్రభుత్వం ఏ విధంగా అయితే రైతుబంధు ఇచ్చిందో అదే విధంగా ఈ పంట కొనసాగిస్తామని చెప్పి ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు మాత్రమే రైతుబంధు ఇచ్చి చేతులు దులుపుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రైతుబంధు పూర్తిగా ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా రైతు రుణమాఫీ ఏకకాలంలోనే రెండు లక్షల రూపాయలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చి వదిలేశారు. ఇప్పుడు ఎలక్షన్ కోడ్ పేరుతో రైతుబంధును రైతు రుణమాఫీని ఆపడం సరికాదని వెంటనే ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతాంగానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీని రుణమాఫీ ఏకకాలంలోనే మాఫీ చేయాలని, రైతుబంధు డబ్బులను రైతుల ఖాతాలో జామ చేస్తా అని తేదీలు ప్రకటించి అందరి ఖాతాలో డబ్బులు జమ చేస్తామని ఇంతవరకు చేయకుండా తేదీలకే పరిమితం చేస్తున్నారని అన్నారు. వెంటనే రైతు ఖాతాలో రైతుబంధు డబ్బులను జామచేయాలని లేకుంటే రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు ఓట్లతో బుద్ధి చెప్తారని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి రైతాంగానికి నష్టం చేసే రైతు చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ వ్యవసాయాల పేరుతో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ పెట్టుబడుదారులకు అప్పజెప్పే పనిలో కేంద్ర బిజెపి ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసిందని, రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని, రైతాంగం పెద్ద ఎత్తున ఢిల్లీని చుట్టుముట్టి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు నల్ల చట్టాలను బిల్లు ఆమోదం జరపకుండా పోరాటాలు నిర్వహించారని, ఆ పోరాట ఫలితంగానే బిల్లు ఆమోదం చెందలేదని మళ్లీ బిజెపి ఓట్లు వేస్తే ఉన్న భూములను రైతాంగాన్ని కార్మికులను కర్షకులను మొత్తం పెట్టుబడిదారుల చేతుల్లో పెట్టి దేశాన్ని మొత్తం అమ్ముకుంటుందని అన్నారు .రానున్న ఎన్నికల్లో రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాలను ఓటుతో ఓడించి తగిన బుద్ధి చెప్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగారెడ్డి, విష్ణు, మధు పాల్గొన్నారు.

సూర్య



# భువనగిరిలో ఆదిత్య న్యూరో హస్పిటల్ ప్రారంబం

## – పేద ప్రజలకు ప్రైవేట్ ఆసుపత్రులు అందుబాటులో ఉండాలి

## – మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్





భువనగిరి మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని మీనానగర్ కాలనీలో నూతనంగా ఆదిత్య న్యూరో ఆసుపత్రిని ప్రారంబించారు. ఈ ప్రారంబోత్యవానికి మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్ యాదాద్రిభువనగిరి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశేట్టి వెంకటేశ్వర్లు పాల్గోని ప్రారంబోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాటలాడుతు ప్రైవేట్ ఆసు పత్రులు లాభార్జనే ధ్యేయంగా కాకుండ పేద ప్రజలకు కూడ సేవలు అందించాలని సుపత్రి యాజమాన్యంను కోరారు.ఆనంతరం డా॥ఫణింధర్ మాటలాడుతు తము భువనగిరి ప్రజలకు అందుబాటులో ఉండాలన్న ధ్యేయంతో ముందుకు వచ్చినామని,తమ ఆసుపత్రి 24గంటలు అందుబాటులో ఉంటుందని, ఆసుపత్రిలో ఆత్యదునిక వైద్య సదుపాయాలతో ఏర్పాటు చేసామని, అన్ని రకాల వూద్య సేవలు అందుబాటులో ఉంటాయని, మెదడు, వెన్నముక, నరాలు, పక్షవాతం, ఫీట్స్, తలనోప్పి, తిమ్మిర్లు, మతిమరుపు రోగాలకు వైద్య సేవలు చేస్తామని తెల్పారు. న్యూరాలజీ ల్యాబ్, ఐసీయూతో పాటు అన్ని రకాల ల్యాబ్ వసతులు కలవని తెల్పారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్మన్ మాయ దశరధ, కౌన్సిలర్లు, ఆసుపత్రి యాజమాన్యం కొండేటి అంజిరెడ్డి, తోట లక్ష్మి నరసింహ రెడ్డి,సిబ్బంది పాల్గోన్నారు.

# 370 ధాన్యం కోనుగోలు కేంద్రాలు ప్రారంభం : కలెక్టర్

నల్గొండ జిల్లా బ్యూరో



గురువారం ఆమె నల్గొండ సమీపంలోని ఆర్జాలబావి వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గొల్లగూడ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ వరి కోతలు పూర్తయిన ప్రాంతాలలో ధాన్యం కోనుగోలు కేంద్రాలను ముందుగానే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకోని అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పించామని తెలిపారు. ముఖ్యంగా త్రాగునీరు, ఉండేందుకు నీడతో పాటు, ఆశా, అంగన్వాడీ కార్యకర్తల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లను సైతం సిద్దంగా ఉంచడమే కాకుండా ఇతర సదుపాయలన్నింటిని కల్పించినట్లు ఆమె వెల్లడించారు. రైతులతో మాట్లాడుతూ వేసవిలో తక్కువ నీటితో పండిచే ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిసిఓఆర్ కిరణ్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల మేనేజర్ నాగేశ్వర రావు, డిఆర్డీఓ నాగిరెడ్డి, మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే




రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండంలంలోని ఎన్నారం గ్రామానికి చెందిన చల్లా అంజనేయులు కుమార్తె వివాహానికి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగి రెడ్డి మల్లారెడ్డి, నాయకులు పున్న జగన్మోహన్, జినుకల ప్రభకర్, కక్కిరేణి విజయ్ కుమార్, జెల్లా వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

### కన్నుల పండుగగా

# శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం

## కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు సమర్పించిన వారు సాయిబాబా దేవాలయం

## చింతపల్లి కొండపైకి పోటెత్తిన భక్తులు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : రెండు రోజుల నుంచి బ్రహ్మోత్సవాల భాగంగా ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. కొండపైన ఉదయము ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయము మండపారాధన, ధ్వజారోహణము, గరుడ ముద్దా, అగ్ని ప్రతిష్ట, తీర్థ ప్రసాదాలు నిర్వహించారు. చింతపల్లి మండలం గోడకండ్ల మాల్ వెంకటేశ్వర్‌నగర్ కొండపైన ఉన్న శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణము వేద బ్రాహ్మలచే ఘనంగా నిర్వహించారు. గురువారం సాయంత్రం కొండపైన వందలాది మంది భక్తులచే వేద బ్రాహ్మణులు ఘనంగా నిర్వహించారు. కళ్యాణానికి చింతపల్లి శిరిడి సాయిబాబా దేవాలయ నుంచి ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్ శ్రీదేవి దంపతులు, పూరె శ్రీనివాస్ సుకన్య, వారి కుటుంబ సభ్యులు, ఆలయ ధర్మకర్తలు మద్దెల కృష్ణ, గడ్డం ఆంజనేయులు, ఏ.గోవర్ధన్, బి.నిరజన్ ,కే లక్ష్మమ్మ జంగయ్య, నారాయణ చారి, వేద బ్రాహ్మణులు, సాధువులు, వ్యాపారస్తులు, వివిధ గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు. వీర బ్రాహ్మణులు భాస్కర్ శర్మ, మంచన హరిబాబు శర్మ, పవన్ శర్మ, పాండియన్, సాయికుమార్ శర్మ, తిరుమల శ్రీనివాసాచారయులు తదితరులు ఉన్నారు. మాల్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వింజమూరి. జెగన్ చారి దన లక్ష్మి దంపతులు, మాస భాస్కర్ దంపతులు దేవునికి పుస్త మేట్టలు సమర్పించారు. మాల్ కృష్ణవేణి స్కూల్ కరస్పాండెంట్ రాముర్తి, హరీష్, సాత్విక్, రంగాచారి, గోవింద్, రాజు, గ్రామ మహిళలు, పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సేవకుడుని ఒక్కసారి అవకాశం ఇవ్వండి

## కంచర్ల కృష్ణారెడ్డి, కిషోర్ కుమార్



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డితో పాటు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు, గాదరి కిషోర్ కుమార్, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్,కనగల్ ఎంపీపీ కరీం పాషా, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య,బకరం వెంకన్న, ముస్లిం జమాల్ ఖాద్రి, సయ్యద్ జాఫర్, జాఫర్ పటేల్ సింగిల్ విండో చైర్మన్ లు ఆలకుంట నాగరత్నం రాజు, దోటి శ్రీనివాస్, నల్లగొండ పట్టణ పార్టీ అధ్యక్షులు, బోనగిరి దేవేందర్,తిప్పర్తి కనగల్ నల్గొండ మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి అయితగోని యాదయ్య,దేప వెంకటరెడ్డిలు,నాయకులు రావుల శ్రీనివాస్ రెడ్డి, మెరుగు గోపి,చింతల యాదగిరి, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, వనపర్తి నాగేశ్వరరావు, మిరియాల స్వామి,విద్యార్థి నాయకుడు నాగార్జున పాల్గొన్నారు.

# ఆలయంలో నిత్యారాధనలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్ర యుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ప్రధానాలయంలో సుదర్శన నారసింహ హెూమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 22,67,255.

# కుమార్ ఆప్టికల్స్ ప్రారంభం

కోదాడ, మేజర్ న్యూస్ : హుజూర్‌నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన కుమార్ ఆప్టికల్స్ షాపును డాక్టర్ సుబ్బారావు, మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ ప్రారంభించారు. చింతకుంట్ల లక్ష్మీనారాయణ, ఎర్నేని బాబు, వంగవీటి రామారావు, కౌన్సిలర్ లంకెల రమాదేవి నిరంజన్ రెడ్డి, గుండు నాగేంద్ర కుమార్, జిలేందర్, కరీం, నవీన్ పాల్గొన్నారు.

